షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
Happy Work Anniversary. 1st Year
Good for Health
Best for Readers
సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 08 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## ప్రభుత్వ పథకాలు అసలైన
# లబ్ధిదారులకు అందాలనేదే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి మార్చి 07:** సీఎం సహాయ నిధి పేదల పెన్నిధి అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లబ్ధిదారులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడ బిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పిట్ట నాగేంద్రం,పిట్ట రాములు, రాంపోగు ఆంజనేయులు, సంధ్య పోగు రాజు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి పేట మండలంలో
# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఏప్రిల్ 07:** ఎల్లారెడ్డి పేట మండలంలో సెర్ప్ -ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ డి.సుజాత ప్రారంభించారు. మండలంలోని వెంకటాపూర్ 1 చైతన్య గ్రామ సంఘం, వెంకటాపూర్2 హనుమాన్ గ్రామ సంఘం,అగ్రహారం గ్రామం విరాంజనేయ గ్రామ సంఘం,పోతిరెడ్డిపల్లి గ్రామం మహాలక్ష్మి గ్రామ సంఘం, హరిదాస్ నగర్ గ్రామం శివాజీ గ్రామ సంఘాల ద్వారా ఏర్పాటు చేశారు. తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులు మద్దతు ధరలు ఏ గ్రేడ్ 2320 రూపాయలు,సాధారణ రకం 23300 రూపాయలతో పాటు సన్న వడ్లకు 500 రూపాయలు ప్రభుత్వం బోనస్ ఇవ్వడం జరుగుతుందని రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత ఏయంసి వైస్ ఛైర్మెన్ డైరెక్టర్లు,ఎపియం మల్లేశం, సీసీ కె.పద్మ, వీఓఏ లు రేఖ, రాజ్యలక్ష్మి, కె.రేణుక, అక్షిత ఏ.రేణుక వీఓ పాలక వర్గం ,రైతులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్,బుక్ కీపర్స్, మహిళలు హమాలీ లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సేవ్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం
## అభినందనీయం జక్కా వెంకట్ రెడ్డి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఏప్రిల్ 07:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని, సేవ్ హాస్పిటల్ నందు కార్డియాలజీ, యూరాలాజీ, న్యూరాలాజీ,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ,పీడియాట్రిక్స్ మొదలైన సేవలు తక్కువ ధరలకే సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ ఎండి సామ రాజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,మాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వీర నారాయణ స్వామి కమిటీ
## అధ్వర్యంలో జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్ కు ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఏప్రిల్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ లక్ష్మీ వీర నారాయణ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు విశ్వనాథం ప్రజా సమస్యలను వెలికి తీస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేయటం అభినందనీయమన్నారు. పురాతనమైన శ్రీ లక్ష్మీ వీర నారాయణ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోనెల యాదగిరి, అంకం ఋషిందర్, బోగ శ్రీనివాస్, అంకిరెడ్డి శ్రీనివాస్, బండారి మల్లేశం, తేరాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక తల్లిగా గర్వపడుతున్నా..
## భగవంతుడిని అదే కోరుకున్నా : నీతా అంబానీ



తన చిన్న కుమారుడు అనంత్ అంబానీ గుజరాత్‌లోని తమ పూర్వీకుల స్వస్థలమైన జామ్‌నగర్ నుంచి శ్రీకృష్ణుడి దివ్యక్షేత్రమైన ద్వారకకు పాదయాత్ర చేయడంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ సంతోషం వ్యక్తంచేశారు. అనంత్ అంబానీ ఆదివారం ద్వారకకు చేరుకొని శ్రీ కృష్ణుడిని దర్శించుకోవడం ద్వారా తన పాదయాత్రను ముగించారు. అనంతరం శ్రీరామ నవమిని పురస్కరించుకొని తల్లి నీతా అంబానీ, భార్య రాధికా మర్చంట్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్రలో తనకు తోడుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై నీతా అంబానీ మాట్లాడుతూ.. తన కుమారుడు పది రోజులపాటు పాదయాత్ర చేసి ద్వారకకు చేరుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఒక తల్లిగా తనకు ఇది గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్యానించారు. అనంత్ అంబానీతోపాటు పాదయాత్రలో పాల్గొన్న యువకులంతా దేశ సంస్కృతిని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అనంత్‌కు మరింత బలాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నీతా అంబానీ పేర్కొన్నారు. అనంత్ అంబానీ జామ్‌నగర్ నుంచి ద్వారకకు 170 కిలోమీటర్ల పాదయాత్రను మార్చి 29న ప్రారంభించారు. రోజుకు 20 కిలోమీటర్ల చొప్పున నడిచారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో ఏడు గంటల చొప్పున నడుస్తూ మార్గమధ్యలో ఎదురయ్యే ప్రజలతో మాట్లాడుతూ ముందుకుసాగారు. ఈ యాత్రలో ఎక్కడికక్కడ స్థానికులు సైతం ఆయనకు సంఘీభావంగా నడిచారు. హనుమాన్ చాలిసా, సుందరకాండ, దేవీ స్తోత్రాలను వల్లె వేస్తూ ఈ ఆధ్యాత్మిక పాదయాత్రను అనంత్ ముగించారు.

## దుండిగల్ మున్సిపల్
## పరిధిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

అనుమతి లేని నిర్మాణాలు కూల్చివేసినట్లు కమీషనర్ వెల్లడి





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 07:** మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని దుండిగల్ మున్సిపల్ కమీషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ10 వ వార్డు బిఆర్ఆర్ బావర్చి వెనక వెలసిన అక్రమ నిర్మాణాన్ని, దొమ్మర పోచంపల్లి లో రెండు అక్రమ నిర్మాణాలను జెసి బి, గ్యాస్ కట్టర్ ల సహాయంతో కూల్చివేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతిలేని నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు, ఆయా గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు గుర్తించామని త్వరలో కూల్చివేస్తున్నట్లు తెలిపారు టిపిఓ సంజన,టౌన్ ప్లానింగ్ సిబ్బంది తిరుపతి,సతీష్, వేణు,రాము పాల్గొన్నారు.

## తై బజార్ వేలంపాట కు తేదీ ఖరారు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 07:** దుండిగల్ మున్సిపాలిటీ లో మార్చి నెలలోనే నిర్వహించాల్సిన తై బజార్ వేలంపాట ను ఈ నెల 16 న ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత నెలలో నిర్వహించిన వేలంపాట లో ముగ్గురు పాల్గొనగా ఇద్దరు సరైన పత్రాలు సమర్పించని కారణంగా వేలంపాట ను అధికారులు వాయిదా వేశారు,వేలంపాట కు మార్గదర్శకాలు సైతం జారీ చేశారు,వేలంపాటలో పాల్గొనే వారు ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటల వరకు దుండిగల్ కమీషనర్ పేరున లక్ష రూపాయల డిడి తో పాటు సాల్వే న్సీ సర్టిఫికెట్ కలిగి వుండాలని అప్సేట్ ప్రైస్ ఆరు లక్షలు ఉంటుందని మున్సిపల్ షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలంపాట ను దక్కించుకున్న వారు వచ్చే సంవత్సరం మార్చి 31వరకు నిర్ణీత రుసుమును వసూల్ చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు,నిర్దేశించిన మొత్తంలో సగం అమౌంట్ వేలం పాట ముగిసిన మూడు రోజుల్లో చెల్లించాలని,మిగతా మొత్తానికి ఏదైనా జాతీయ బ్యాంక్ పోస్ట్ డేటెడ్ చెక్కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. షరతులను ఉల్లంగిస్తే పురపాలక సంఘం 2019 ప్రకారం కాంట్రాక్ట్ ను రద్దు చేసే అధికారం మున్సిపల్ కమిషనర్ కు ఉంటుందని తెలిపారు.

## ప్రవీణ్ రెడ్డిని అభినందించిన
## కొండూరి రవీందర్ రావు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఏప్రిల్ 07:** అర్ఎంపీ, పిఎంపి జిల్లా అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన పాతూరి ప్రవీణ్ రెడ్డి ని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు శాలువాతో సన్మానించి అభినందించారు. ఆయన వెంట బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, గంభీరావు పేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్,గంభీరావుపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామాంజనేయులు గౌడ్ ఉన్నారు.

## గ్రంథాలయానికి జననీ సంస్థ పుస్తకాల బహుకరణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఏప్రిల్ 07:** జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆలేరు ఫౌండర్, చైర్మన్ మైదం భాస్కర్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఆలేరు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జంపయ్యకు పుస్తకాలను బహుకరించారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు ఆధ్యాత్మిక పుస్తకాలను బహుకరించామని పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ తెలిపింది. ఈ కార్యక్రమంలో జనని సంస్థ మాజీ అధ్యక్షుడు జూకంటి సంపత్, ఉల్లోజు సురేష్, మైదం రాజేష్, బల్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.